15న 'ఏపీజే కలామ్' అవార్డుల ప్రదానం

హనుమకొండ చౌరస్తా : హనుమకొండకు చెందిన జగదీశ్వరయ్య సేవా సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రొఫెసర్లకు ఈ నెల 15న ఏపీజే కలాం జాతీయ స్థాయి టీచింగ్ ఎక్స్‌లెన్స్ అవార్డులు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకుడు వీ రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 10.30కు నయీంనగర్‌లోని అరోమా బంకెట్ హాల్ 4వ అంతస్తులో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, యూపీ, కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల నుంచి మొత్తం 50 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు.

సీపీ రంగనాథ్‌కు ఆత్మీయ వీడ్కోలు

సీపీకి వీడ్కోలు పలుకుతున్న చాంబర్ ప్రతినిధులు

కాశీబుగ్గ, అక్టోబర్ 13 : వరంగల్ సీపీ ఏవీ రంగనాథ్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వరంగల్ ప్రజలకు చేసిన సేవలను గుర్తుజేశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి, ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ప్రధాన కార్యదర్శి మడూరి వేదప్రకాశ్, కోశాధికారి అల్లె సంపత్, అడ్డి సెక్షన్ అధ్యక్షుడు ఎన్‌రెడ్డి లింగారెడ్డి, చాంబర్ సలహాదారుడు వీ చక్రధర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

బట్టు సుమిత్ర (ఫైల్)

నర్సంపేట రూరల్, అక్టోబర్ 13 : రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని నాగుర్లపల్లి గ్రామంలో శుక్రవారం జరిగింది. స్థానికుల కథనం మేరకు.. నాగుర్లపల్లి గ్రామానికి చెందిన బట్టు సుమిత్ర (60)-సాంబయ్య దంపతులకు ఒక కుమార్తె, ఇద్దరు కొడుకులు ఉన్నారు. శుక్రవారం ఉదయం సుమిత్ర నర్సంపేట పట్టణంలో ఉంటున్న తన కుమారుడు బట్టు బాలకృష్ణ ఇంటికి వెళ్లింది. తిరిగి సాయంత్రం ఇంటి పాలేరు అయిన నాదం కుమార్ అనే వ్యక్తి స్కూటీ మీద సుమిత్ర నాగుర్లపల్లికి బయలుదేరింది. మార్గ మధ్యంలో మండలంలోని నాగుర్లపల్లి గ్రామ శివారు నర్సంపేట నల్లబెల్లి ప్రధాన రహదారిలోని మేదరోని ఒర్రె సమీపాన స్కూటీ అదుపుతప్పి కిందపడిపోయింది. దీంతో బైక్‌పై ఉన్న సుమిత్ర కిందపడగా తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతురాలి భర్త సాంబయ్య నర్సంపేట పట్టణంలో వ్యాపారం చేస్తున్నాడు. మృతురాలికి కుమారులు బాలకృష్ణ, కిషన్, కూతురు కవిత ఉన్నారు. సమాచారం మేరకు.. సంఘటనా స్థలాన్ని ఎస్సై చరణ్‌రాజ్ పరిశీలించారు. 13డబ్ల్యూపీటీ05సీ

చికిత్స పొందుతూ యువకుడి..

మడికొండ, అక్టోబర్ 13 : విద్యుదాఘాతంతో గాయపడిన ఓ యువకుడు ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్సై రాజాబాబు తెలిపిన వివరాల ప్రకారం.. కాజీపేట శివారు బోడగుట్టకు చెందిన సింగారపు ఫలణికుమార్(17) దుర్గా మాత మండపం నిర్మాణం చేపడుతుండగా, ట్రాన్స్‌ఫార్మర్‌కు పైపు తగిలి విద్యుత్ షాక్ తగిలింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఫణికుమార్‌ను ఎంజీఎం తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

క్రీడలకు రాష్ట్ర సర్కారు ప్రోత్సాహం

తొర్రూరులోని యతిరాజారావు స్మారక పార్క్‌లో రగ్బీ ఆడుతున్న బాలికలు

ఎస్‌జీఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జ్యోతి

తొర్రూరు, అక్టోబర్ 13 : క్రీడలకు రాష్ట్ర సర్కారు పెద్దపీట వేస్తున్నదని, క్రీడాకారులను అన్ని విధాలా ప్రోత్సహిస్తోందని ఎస్‌జీఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జ్యోతి అన్నారు. ఎస్‌జీఎఫ్ఐ ఆధ్వర్యంలో 67వ రాష్ట్రస్థాయి 17, 19 ఏళ్ల బాల బాలికల రగ్బీ పోటీలు శుక్రవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, యతిరాజారావు స్మారక పార్కులో ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో 10 జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రగ్బీ క్రీడలో రాణిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో రిజర్వేషన్లు వర్తిస్తాయని తెలిపారు. రాష్ట్రంలో ఈ క్రీడకు ఆదరణ పెరిగిందని, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నదన్నారు. అన్ని రకాల క్రీడలకు అనుకూలంగా ఉండేలా ప్రతి పల్లెల్లోనూ కోట్లాది రూపాయలతో క్రీడా ప్రాంగణాలు నిర్మించినట్లు చెప్పారు. క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలికితీసేలా ప్రభుత్వం చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. క్రీడాకారులు కూడా మరింతగా రాణించాలని కోరారు. క్రీడాకారులు ఆయా క్రీడల్లో రాష్ట్రానికి, దేశానికి మంచిపేరు తేవాలన్నదే సీఎం కేసీఆర్ ఆకాంక్ష అని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికే కాకుండా శారీరక దారుఢ్యానికి కూడా దోహదం చేస్తాయన్నారు. ఈ పోటీల్లో 600 మంది క్రీడాకారులు, 30 మంది టెక్నికల్ ఆఫీసర్లు, 100 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో షూటింగ్ బాల్‌అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, క్రీడా కన్వీనర్ చెడుపెల్లి ఐలయ్య, రాష్ట్ర పరిశీలకులు యూనఫ్‌ఖాన్, బీస్మన్న, రమేశ్, శ్రీనివాస్, పేట టీఎస్ జిల్లా కార్యదర్శి విజయ్‌కుమార్, సునీల్, రేమో శ్రీనివాస్, మాధవి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమీక్షలో పాల్గొన్న మంత్రి సత్యవతి రాథోడ్

సీఎం ఆశీర్వాద సభ నిర్వహణపై సమీక్ష

బయ్యారం, అక్టోబర్ 13 : నవంబర్ ఒకటిన ఇల్లందులో జరగనున్న ప్రజా ఆశీర్వాద సభ నిర్వహణపై నియోజకవర్గ ఇన్‌చార్జి వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో ఇల్లందులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జరగనున్న ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రసంగించనున్న నేపథ్యంలో భారీ జన సమీకరణ కోసం దిశగా మంత్రి సత్యవతిరాథోడ్, ఎంపీ కవిత, ఎమ్మెల్యే హరిప్రియానాయక్, మహబుబాబాద్ జడ్పీ చైర్పర్సన్ బిందు సమీక్ష నిర్వహించారు. పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

బెటాలియన్ కమాండెంట్ బదిలీ

కరీమాబాద్, అక్టోబర్ 13 : మామునూరులోని 4వ బెటాలియన్ కమాండెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న సింధూ శర్మ శుక్రవారం బదిలీ అయ్యారు. ఫిబ్రవరిలో ఆమె 4వ బెటాలియన్ కమాండెంట్‌గా బాధ్యతలను చేపట్టారు. కాగా, తాజాగా చేపట్టిన బదిలీల్లో భాగంగా కామారెడ్డికి బదిలీ అయ్యారు.

ఎస్సారెస్పీ కెనాల్‌లో గుర్తు తెలియని మృతదేహం

వర్ధన్నపేట, అక్టోబర్ 13 : మండలంలోని డీసీ తండా శివారులోని ఎస్సారెస్పీ ప్రధాన కాల్వలో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. శుక్రవారం ఉదయం తండాకు చెందిన పలువురు గిరిజనులు కాల్వ గట్టుపై వెళ్తుండగా, మహిళ మృత దేహాన్ని గుర్తించారు. వెంటనే వారు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో విచారణ చేస్తున్నారు. మృతి చెందిన మహిళ ఎరుపురంగు చీర, నలుపు రంగు జాకెట్ ధరించి ఉన్నట్లు గిరిజనులు తెలిపారు. కాగా, మృతదేహానికి సంబంధించిన వివరాలను స్థానిక పోలీసులు జిల్లాలోని పోలీసు స్టేషన్‌కు తెలిపి, వివరాల కోసం విచారణ చేస్తున్నారు.

. ఆటోను ఢీకొట్టిన లారీ ..

వర్ధన్నపేట, అక్టోబర్ 13 : ఆటోను లారీ వెనుక నుంచి ఢీకొట్టిన ఘటన మండలంలోని ఇల్లంద శివారులో శుక్రవారం ఉదయం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. తొర్రూరు నుంచి వరంగల్ వైపు వెళ్తున్న ఆటోను వెనకాల వస్తున్న లారీ ఇల్లంద శివారులో ఢీకొట్టింది. దీంతో ఆటో జాతీయ రహదారి పక్కన పడిపోయింది. ఈ ఘటనలో ఆటో డ్రైవర్‌కు గాయాలవడంతో స్థానికులు వరంగల్‌కు చికిత్స కోసం దవాఖానకు తరలించారు. కాగా, ఆటోలో ప్యాసింజర్లు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు చెబుతున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

మంత్రి ఎర్రబెల్లికి సునార్ స్వర్ణకారుల మద్దతు

బీఆర్ఎస్‌లో చేరిన సునార్ స్వర్ణకారుల సంఘం ప్రతినిధులతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

తొర్రూరు, అక్టోబర్ 13: మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు తొర్రూరు పట్టణ సునార్ స్వర్ణకారులు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. వీరితోపాటు మండలంలోని గుర్తూరు గ్రామ కాంగ్రెస్ ఉపసర్పంచ్ ఆవుల సుజాతారవికుమార్, కాంగ్రెస్ గ్రామ ప్రధాన కార్యదర్శి ఈదునూరి మధు, చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దారం ప్రసాద్ శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరగా, మంత్రి ఎర్రబెల్లి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు జలకం శ్రీనివాస్, సర్పంచ్ మో త్కూరి రవీంద్రాచారి, నాయకుడు మణిరాజ్ పాల్గొన్నారు.

దయాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన గుర్తూరు గ్రామ సర్పంచ్ సుజాత రవికుమార్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబీ కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844. NT-320501

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640468899, 9640258899. NT-310350

★RRR కు దగ్గరలో DTCP Approved Layout @ 4999/-. Company లో పనిచేయుటకు Marketing Directors Part Time/ Full Time, Salaried Freelancers కావలెను. Cont: 8712379382, 9391665516. NT-318390

★Wanted Security Guards & Marketing Officers M/F at Sangareddy Sal: 25,000/-, Q: Degree, Age: 20 to 30 Yrs, Speak English & Hindi, Ph: 9490463421, 7972992966, 7093456901 NT-317970

CHANGE OF NAME

I, **BHUKYA SHARADA, W/o. BHUKYA RAJA** (New Name), previously called **ANGOTH SHARADA, D/o. MOHANLAL** (Old Name) and resident of bokkala thanda, vishwanadhapalli village, singareni (M), Dist. khammam, T.S, India and solemnly declare.

HMDA అప్రూవ్డ్ ప్లాట్లు

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438. NT-320354

PLOT FOR SALE

★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహేడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999. NT-318030

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565